18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 9 జనవరి 2025 పేజీలు 10







## అమీర్‌పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను

# సందర్శించిన మంత్రి పొన్నం

### 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటుకు ప్రతిపాదనలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: 50 పడకల ఆసుపత్రిగాఉన్న అమీర్‌పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం అమీర్‌పేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంత్రి సందర్శించి ఆసుపత్రిలో సర్జరీ వార్డ్,గర్భినీల వార్డ్, ఫార్మసీ,చిన్న పిల్లలకు మందులు ఇచ్చే గది రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు, రోగులు, రోగుల బందువులతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికివచ్చే రోగులకు విశ్వాసం కల్పించేలా పనిచేయాలని ఆయన వైద్యులకు సూచించారు. ఏమైన మందుల కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారని, మంత్రికి విజ్ఞప్తి చేయగా,అందుకు ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ,ప్రిన్సిపల్ సెక్రెటరిలను అదనంగా 50 పడకలు పెంచాలని విజ్ఞప్తిచేసి ,జిల్లా కలెక్టర్‌కు అదనంగా పడకలు పెంచేందుకు ।ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఎస్.డి.ఎఫ్. ఫండ్స్‌కింద ఆసుపత్రికి లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు, ఆసుపత్రిలో 24 గంటలపాటు విద్యుత్ సరఫరా,108అంబులెన్స్ వచ్చేలా 10 డయాలిసిస్ బెడ్స్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఆసుపత్రి సూపరింటెంఎడంట్ మహ్మద్ రావూఫ్, ఆడియో సాయిరాం, వైద్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పట్టణీకరణలకు అనుగుణంగా

# మౌలిక వసతులు కల్పించాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా గ్రామీణాభివృాఎద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో భాగంగా నిర్వహించిన దిశ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలు హాజరై స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టవలసిన చర్యలపై కలెక్టర్ దృాఎష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో 10శాతం మూసి బాధితులకు ప్రభుత్వం ఇస్తామని అంటున్నా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వచ్చి ఉండేందుకు వారు ముందుకు రావడం లేదని, మిగిలి ఉన్న ప్లాట్ లలో కనీసం 10శాతం స్థానికంగా ఉన్నవారికి కేటాయింపులు చేపట్టాలన్నారు. కుత్బుల్లాపూర్ లో వివిధ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాము కానీ వారికి అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించలేదన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ షాపులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ఎటువంటి స్మశాన వాటికలు లేవని, ప్రభుత్వ స్థలాలలో (హిందూ, ముస్లిం, క్రిస్టియన్లతో పాటు ఇతరులకు) స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించి అన్ని వసతులతో కూడిన స్మశాన వాటిక లను నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద అన్నీ మతాల వారికి అనుగుణంగా ప్రార్థన మందిరాలు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించాలి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో, హెల్త్ సెంటర్లలో మౌలిక వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని

మిగతా 2లో

# మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత

- అల్లాపూర్ డివిజన్‌లో మేయర్ పర్యటన
- సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతిపత్రం
- తక్షణమే సమస్యలను పరిష్కరించండి అధికారులకు ఆదేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని తక్షణ పరిష్కారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్ ఇ బ్లాక్, రాజీవ్‌గాంధీనగర్, సర్వేనెంబర్ 18లలో పలు ప్రాంతాల్లో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్, జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్, స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, జిహెచ్ఎంసి అధికారులు ఇరిగేషన్, శానిటేషన్, వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆమె పరిస్థితులు పరిశీలించి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో



# ప్రజలకు అందుబాటులో ఉండే డీఎండబ్ల్యూఓ నియమించండి

## మైనార్టీ శాఖ డైరెక్టర్‌కు జానో జాగో సంఘం వినతి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రజలకు చేరువయ్యే డీఎండబ్యూఓలను జిల్లాలకు నియమించాలని మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ , జాయింట్ డైరెక్టర్ లను జానో జాగో (ముస్లింల అభివృాఎద్ధి వేదిక) సంఘం నేతలు వినతి పత్రం అందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు డీఎండబ్యూఓగా ఉన్న సర్వర్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్, కేంద్ర కమిటీ సభ్యులు మేహరాజ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాకు చెందిన నేతలు మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జాయింట్ డైరెక్టర్ ఖాశీంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణకు చెందిన జానో జాగో సంఘం నేతలతోపాటు సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చంద్రగిరి గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ చోటేమియ్య, ఉపాధ్యక్షులు సయ్యద్ ఇమామ్, ప్రధాన కార్యదర్శిషేక్ మౌలానా, కార్యదర్శి సయ్యద్ జహంగీర్ సదర్, సలహాదారు మున్న, గ్రామ కమిటీ ఇన్ ఛార్జ్ సయ్యద్ అల్తాఫ్, కోశాధికారి సలాం, కమిటీ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ ఖాసీ, షేక్ అబ్దుల్, సయ్యద్ జహంగీర్, షేక్ సాదుల్, షేక్ చోటే సాదుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ కేంద్ర కమిటీ సభ్యులు మేహరాజ్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలలో ప్రజలకు చేరువయ్యే డీఎండబ్యూఓలను నియమించాలని మైనార్టీ సంక్షేమశాఖ ఉన్నతాధికార్లను వారు కోరారు. సిరిసిల్లా జిల్లా డీఎండబ్ల్యూఓ సర్వర్ పై అనేక ఆరోపణలు ఉన్నాయని, ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు తమకు ఈ విషయాలను తెలియజేస్తే వాటిని తాము మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ ధృాఎష్టికి తీసుకెళ్లడమే కాకుండా వివరాలతో కూడిన మెమోరాండం ఇచ్చామని, వాటిపై విచారణ జరువుతామని అధికార్లు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. సర్వర్ ను తొలగించి ఆయన స్థానంలో ప్రజలకు చేరువయ్యే అధికారిని నియమించాలని ఆయన కోరారు..

## డివిజన్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు- కార్పోరేటర్ బానోత్ సుజాత నాయక్





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు.హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు కాలనీ సంక్షేమ సంఘాలతో భేటీ అయి పరిష్కరిస్తున్నానని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఆర్కేఆర్ ఎంక్లేవ్, దాతు నగర్, నందనవనం కాలనీలో బుధవారం పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు కాలనీలో రోడ్లు మంచినీటి పైప్ లైన్లు వేయాలని కోరగా తక్షణమే అట్టి సమస్యలను పరిష్కరించేవిధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృాఎష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమత, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 సంవత్సరం క్యాలెండర్ ను రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ అభివృాఎద్ధి చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరజ్ ను అభినందించారు. డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ 2009 లో ప్రారంభమైన సమాచార హక్కు పరిరక్షణ సమితి సమాచార హక్కు చట్టంపై, సామాజిక అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నదని చెప్పారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి తో పాటు ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా సదస్సులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, చర్చలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం పై, ఎన్నికలపై, సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాము ఈ యేడాది కూడా విరివిగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కార్యకర్తలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రటరీ జనరల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. పి. ధర్మరాజు, హైకోర్టు న్యాయవాది లుక్మాన్ అలి, మెట్టు మధు, కలవాల హరికృా ఎష్ణ, గండెల నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహ పడి పూజలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్

నల్లకుంట, మేజర్ న్యూస్: జర్నలిస్టు ప్రవిణ్ కుమార్ గురుస్వామి, ప్రదీప్ నాయుడు గురుస్వామి ఆధ్యర్యంలో బుధవారం కాచిగూడ లోని తుల్జా భవన్ లో శ్రీ అయ్యప్ప స్వామి మహ పడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా పాల్గొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనా ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలపించిన భక్తి గీతాలు అయ్యప్ప స్వాములు, భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, పలువురు జర్నలిస్టులు,నగర ప్రముఖులు పాల్గొన్నారు



## మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత



**మొదటి పేజి తరువాయి :** ఆమె దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటూ అభివృద్ధిపనులపై ప్రత్యేక దృష్టి పెట్టామని నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మేయర్ తెలిపారు. అల్లాపూర్ డివిజన్‌లో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సఫ్దార్‌నగర్ ఇ బ్లాక్‌లో సివరేజ్‌లైన్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాజీవ్‌గాంధీనగర్, సఫ్దార్‌నగర్ మధ్యలో స్ట్రామ్ వాటర్ నిర్మిచాలని కార్పొరేటర్ కోరారు. అల్లాపూర్ సర్వేనంబర్ 18లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. పద్మావతి నగర్‌లో కమ్యూనిటీ హాల్ కొరకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమలో బీఆర్‌ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, అబ్దుల్ హమీద్, అబ్దుల్ రహీం, షేక్ ఇస్మాయిల్, సయ్యద్ రియాజ్, రాంబాబు, నజీర్, మల్లేష్, అస్లాం, సలావుద్దీన్, షేక్‌రఫీక్, మొయిన్, సంజీవరెడ్డి, కమ్‌వాసన్, రాము యాదవ్, పార్వతమ్మ, ముత్యాల దుర్గా, కాంగ్రెస్ నాయకులు సుంకన్న, మస్తాన్‌రెడ్డి, నరసింహా, విఠల్‌రెడ్డి, జమీర్, అబ్దుల్లా, పల్లపు వేణు, ఆదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పట్టణీకరణలకు అనుగుణంగా

## మౌలిక వసతులు కల్పించాలి

**మొదటి పేజి తరువాయి :**నిజాంపేట్ రాజీవ్ గృాఎహకల్ప, ప్రగతి నగర్ లోని 5వ, 32వ వార్డులను అంగన్ వాడి కేంద్రాలకు నూతన బిల్డింగులను నిర్మించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సెంటర్లలో అంగన్వాడి టీచర్లు, ఆయాల కొరత తీవ్రంగా ఉన్నందున నూతన నియామకాలు చేపట్టి అంగన్వాడీలలో సిబ్బంది కొరతను తగ్గించాలి. మధ్యాహ్న భోజనానికి వినియోగించే వంట సామాగ్రి కొరత కూడా తీవ్రంగా ఉన్నందున వంట సామాగ్రిని అందజేసినట్లయితే మధ్యాహ్న భోజన సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని మహేశ్వరం, బాచుపల్లి అంగన్వాడి సెంటర్లకు ఎటువంటి ప్రహరీ గోడ లేదు. అదేవిధంగా టాయిలెట్లను కూడా నిర్మించకపోవడంతో విద్యార్థులతోపాటు సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే ఈ అంగన్వాడి సెంటర్లలో ప్రహరీ గోడ, బాత్రూం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా గణేష్ టెంపుల్‌లో ఉత్తర ద్వార దర్శనం

### సప్త ద్వారాల ఏర్పాట్లు - ఉచిత లడ్డూ ప్రసాద వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా వనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలలయంలో ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక కార్యక్రమాన్ని విశేషంగా హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం సప్త ద్వారాల ఏర్పాట్లు, ఉచిత లడ్డూ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రభాకర్, కోశాధికారి లక్ష్మారావు, సభ్యులు కంచి కృష్ణమోహన్, మిట్టా రామ్మోహన్, బాలేశ్వర్, సురేష్, బ్రహ్మాచారి, రజని, సులోచన తెలియజేశారు. ఆలయంలో జరుగుతున్న ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# 'మంచి స్నేహాలు,బంధాలు' గొప్పవిజయాలను అందిస్తాయి!: భరత నాట్య గురువు 'రంజని'



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రాగా నాట్యాలయ వ్యవస్థాపక డైరెక్టర్ భరత నాట్యగురువు రంజని ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు' సంగీత నృత్య వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. చంద్రమౌళి (కేవీ ప్రిన్సిపాల్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.డా.అంజుబాబు( కథక్ నృత్యాచార్య), అనిల్ (తబలామాస్టర్) అతిథులుగా పాల్గొన్నారు.రాగనాట్యాలయ మనకు సంక్రాంతిని ముందే తెచ్చింది. నాట్యగురువు రంజని గొప్పభరతనాట్యగురువని, భావం,రాగం,నాట్యం కలిసి భరతనాట్యమయ్యిందని పండిట్ అంజుబాబు పేర్కొన్నారు.చిన్నపిల్లలా, తనను తాను మరచిపోయి నాట్యప్రదర్శన ఇచ్చిన గురువు రంజని అని అభినందించారు.మంచి నృత్యప్రదర్శన ఇచ్చిన బాలలను అభినందించారు. నాట్యం గొప్పసైన్స్ అని ఆయన అన్నారు.భౌతిక,మానసిక ధృడత్వానికి భరతనాట్యం గొప్పప్రయోజనకరమని అంజిబాబు అన్నారు. యాంకర్ మోహనక్రిష్ణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. తబలా యువ విద్వాంసురాలు, సంగీత గురువు 'ఖ్యాతి' ప్రసంగిస్తూ 'డాన్స్ తాను చూడలేకపోయాను కానీ సంగీతాన్ని ఫీల్ చేసి తాను డాన్స్ను ఆనందించానని' అన్నారు.పేరెంట్స్, టీచర్స్ గొప్పవారని, తమ పిల్లలకు నృత్యం నేర్పించడం గొప్ప విషయమన్నారు.ఇంజనీరింగ్,మెడిసిన్, ఇంజనీరింగ్లకు ఇచ్చిన ప్రాధాన్యత మ్యూజిక్, డ్యాన్స్లకు ఇప్పటికీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. కళ ఉన్నప్పుడు ప్రదర్శించే వేదిక అవసరమన్నారు. 'రంజనిరాగా' నృత్యగురువుకు ఖ్యాతి కృతజ్ఞతలు తెలిపారు. మంచి స్నేహితుల కలయిక, మంచి మానవ సంబంధాలు గొప్పవిజయాలను మనకు అందిస్తాయని గురువు రంజని పేర్కొన్నారు. చెక్కలు ఇనుపతీగలు వేరువేరుగా ఏమీ చేయలేవని, వాటిని కలిపి ఓ గిటార్ను చేసినప్పుడు గొప్ప అందమైన మధురమైన సంగీతాన్ని మనం వినగలమని ఆమె అన్నారు.అందమైన జీవితానికి అందమైన స్నేహపు ఎంపిక,మార్గదర్శకత్వం అవసరమన్నారు. మన జీవితం ప్రగతికి ఈ స్నేహబంధాలు దోహపడాలని కోరారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 'కొత్తగా చేసేది,చెప్పేది ఏమీ లేదు మంచిగా ఉండాలని' అదే నూతన సంవ్సతరపు సందేశమన్నారు.

## దాతల సహకారంతో ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కర్మన్ కాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో దాతలు ఆకుల మహేష్ కుమార్ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపములో, గూడూరు సంజయ్ శ్రీ విశ్వనాథ స్వామి ఆలయములో, వై. శ్రీనివాస్ రెడ్డి యాగశాలలో గ్రానైట్ ఫ్లోరింగ్ వేయు పనులు గత 2 వారాల క్రితం చేపట్టి పూర్తి చేశారు. బుధవారం పూజలు నిర్వహించి ఆలయ ఈవో లావణ్య సమక్షంలో దేవస్థానమునకు అప్పగించినారు.అదే విధంగా దేవస్థాన నిధులతో పూర్తి చేయబడిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నుండి దేవస్థానము మొత్తము అవసరమైన నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులు సమకూర్చుటకు ముందుకు వచ్చిన దాత సోమలింగం గౌడ్. అట్టి పనులకు దేవాదాయ శాఖ డి.ఇ. శ్రీ ఓం ప్రకాష్ మరియు హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారితో, కార్యనిర్వహణాధికారి మరియు దాతతో సంయుక్తముగా సమావేశమై పైపు లైన్లు వేయుటకు ప్రణాళిక తయారు చేసి తగు సూచనలు చేసినారు. ఇట్టి పనులు త్వరలో చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీటి వసతి కల్పించుటకు ఏర్పాట్లు జరుగుతున్నావని ఈవో తెలిపారు.

దేవస్థాన అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు దేవస్థానము తరపున కార్యనిర్వహణాధికారి లావణ్య ధన్యవాదాలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ఇట్టి కార్యక్రమములో దాతలు గూడూరు సంజయ్ , వై శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేష్ మరియు ఆలయ వేద పండితులు చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ, అర్చకులు ఎస్. అంబా ప్రసాద్, సి.హెచ్. రామకృష్ణ శర్మ, కే. సంతోష్ కుమార్, జి. సంతోష్ కుమార్ శర్మ, సిబ్బంది వెంకటయ్య పాల్గొన్నారు.

## సమాజ సేవకు కృషి చేయాలి : గొట్టిముక్కల భాస్కర్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, కలిసి కట్టుగా ఉండి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రముఖ సంఘ సేవకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధి సొసైటీ సభ్యులు శ్రీగిరి సుధాకర్ పుట్టినరోజు వేడుకలు కాలనీ సభ్యులు వెంకట్ రావు, పురేందర్ రెడ్డీ, రామ్ చందర్ రావు, వెంకటేశ్వరరావు రావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేసేందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కాలనీ సభ్యులు ఎల్లప్పుడూ కలసి మెలసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ రెడ్డీ, సూర్య నారాయణ, శ్రీధర్, కార్తీక్ రావు, రవి కిరణ్, వివేకానంద రెడ్డీ, శ్రీనివాస్ రెడ్డీ, కిషోర్, శ్రీనివాస్ రావు, మహేందర్, సుధాకర్ రావు, రాజు, సాయి పృథ్వి, ఆకాష్, నందు, భార్గవ్, అనిల్, రుత్విక్, సాయి పాల్గొన్నారు.

# జై హనుమాన్ చిత్రంపై నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్న జై హనుమాన్ చిత్రంపై న్యాయవాది మామిడాల తిరుమల్ రావు నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ మేరకు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. జై హనుమాన్ చిత్రం టీజర్లో హనుమంతుడిని కించపరిచే విధంగా దృశ్యాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ 30న విడుదలైన టీజర్లో హనుమంతుని ముఖ చిత్రం బదులు నటుడు రిషబ్ శెట్టి మొహం చూపించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు హనుమంతుడు అంటే ఎవరో అని గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ అంశం హిందువుల మనోభావాలను దెబ్బతింటాయన్నారు. దీనికి బాద్యులుగా చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ , మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ , నటుడు రిషబ్ శెట్టి లపై ఫిర్యాదు చేశామన్నారు.నాంపల్లి 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (ఏసీజేఎం) కోర్టులో ఈ పిటిషన్ను స్వీకరించిందని... తదుపరి విచారణలో ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. దీనితో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ( సీబీ ఎఫ్ సి) లో చిత్ర విడుదల నిలిపివేయాలని ఫిర్యాదు చేశామన్నారు. చిత్ర యూనిట్ వారి తప్పును సరిచేసి , రిషబ్ శెట్టి కు హనుమంతుడి మొఖం తో చిత్రాన్ని విడుదల చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపయ్య నగర్ కాలనీ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన వెంకటపాపయ్య నగర్ వెల్ ఫెయిర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా క్యాలండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాందాస్ గౌడ్, నరసింహులు, సత్యంరావు, మహీందర్ రావు, నాగేశ్వరరావు, జనార్దన్ రావు, జీవన్ రెడ్డి, వెంకటస్వామి గౌడ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న.. అఖండ విష్ణు సహస్రనామ పారాయణం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 10వ తేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్ లో 3 వేల మందితో 12 పర్యాయాలు విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విష్ణు సహస్రనామ పారా యణ సభ్యులు తెలిపారు. అదే రోజు శ్రీ వెంకటేశ్వర స్వామికి ఉదయాస్తమ సేవలు తిరుపతిలో జరిగిన విధంగా నిర్వహిస్తామ న్నారు. విష్ణు సహస్ర నామ పారాయణం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుంద న్నారు. ఇది ఒక అద్భుత మైనటువంటి కార్యక్రమ మని, గత ఏడాది కంచి కామకోటి పీఠాధిపతి ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఒకే వేదికపై ఇలాంటి కార్యక్రమం జరగలేదన్నారు. గత రెండు పర్యాయాలు బృందావన్ గార్డెన్ లో విజయవంతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా తరలి రావాలని వారు కోరారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిజెపి ఓబీసీ. మేధావుల సెల్, కన్వీనర్. ఆచార్య. యుద్ధవీర్ కట్టా



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : కమారెడ్డి లో ముఖ్యమంత్రి, రేవంత్బ్ రెడ్డి ఇచ్చిన బి. సీ డిక్లరేషన్ హామీ అమలులో విఫలమైందని బిజెపి. రాష్ట్ర ఓబీసీ మేధావుల సెల్, కన్వీనర్. ఆచార్య యుద్ధవీర్ కట్టా విమర్శించారు. జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, ఎంపీ. డాక్టర్ లక్ష్మణ్ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ, ఓబీసీ, కార్యకర్తలు నిరసన ర్యాలీలు నిర్వహించడం జరిగిందని యుద్ధవీర్ వెల్లడించారు. మండల, జిల్లా, అధికారులను బిసి కామారెడ్డి డిక్లరేషన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మెమోరాండాలను సమర్పించారు. ఈ నిరసనలో భాగంగా పార్టీ సికింద్రాబాద్, అసెంబ్లీ ఇంచార్జి, ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ ఆచార్య యుద్ధవీర్ కట్టా మారేడ్పల్లి తహశీల్దార్ కార్యాలయంవద్ద కు కార్యకర్తల తో కలిసి ర్యాలీ గా వెళ్లి మెమోరాండం సమర్పించారు.

## ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండరు విడుదల చేయాలి : డి బి పి. రాష్ట్ర కార్యదర్శి, పడకంటి నర్సింహా చారి తెలంగాణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలనీ, దళిత బహుజన పార్టీ, తెలంగాణ రాష్ట్ర, కార్యదర్శి, పడకంటి. నర్సింహా చారి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగుడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయం లో నేటి ముఖ్యమంత్రి, రేవంత్ ఇచ్చిన హామీల మేరకు సంవత్స రం గడిసినా ఎస్సి, ఎస్టీ, బి సి, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు నేటికీ అందకుండా పోయాయని, ఓసి రిజర్వేషన్ లతో కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రకుల పక్ష పాతం వహిస్తూ. కింది వర్గాల ఉద్యోగాలను వారికే కట్టబె డుతున్న రేవంత్ వైఖరిని నిరసిస్తూ. రాష్ట్ర వ్యాప్తంగా డి బి పి అధ్యర్యంలో నిరసన కార్యక్రమాలు చెపడతామని పడకంటి హెచ్చరించారు. విద్యార్థుల కు సరైన ఆహారాన్ని అందించలేని నిస్సహాయ స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన ఎ ద్దే వా చేశారు. ఇకనైనా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాదీనం చేసుకుని. రాజ్యాంగం ప్రకారం రేవంత్ రెడ్డి పాలన చేయాలనీ చురక అంటించారు.

IN THE COURT OF HON'BLE IInd ADDL. SENIOR CIVIL JUDGE-CUM-IInd ADDL. CHIEF JUDICIAL MAGISTRATE RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S. No. 756 of 2024
Between:
Chitram Anil Kumar, and others ... Plaintiff
And
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District, and another
2. All Concerned ... Defendants
To, All Concerned (Defendant in O.S. No. 756 of 2024)
NOTICE
Please take notice that Chitram Anil Kumar and four others (Plaintiffs) have filed the above suit for Declaration to declare the plaintiffs as legal heirs of their deceased mother Smt. C. Lalitha Devi who expired on 16.05.2023. You are requested to appear before the above court on 03.02.2025 at 10:30 am., in O.S. No. 756 of 2024 before the Hon'ble IInd Addl. Senior Civil Judge-Cum-IInd Addl. Chief Judicial Magistrate Ranga Reddy District at L.B. Nagar. If you fail to appear either in person or through your pleader, the above suit will be decided on merits.
// By order of the Court //
Dated: 06.01.2025
Place: Hyderabad
**M.A. Mujeeb,** Advocate
# 103, 1st Floor, Silver Oaks Complex, Opp. Khaja Mansion Function Hall, Masab Tank, Hyderabad - 500 028, T.S. INDIA
Mobile: 9394800442, Off:040-23303609

IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI METROPOLITAN MAGISTRATE, UPPAL, R.R. DISTRICT, AT L.B. NAGAR
O.S. NO. 955 OF 2024
BETWEEN:
1] Sri. Vuppala Ravi Kumar, S/o. Late Sri. Vuppala Dubbarajaiah, Aged about 60 years, Occ: Business, Aadhar No. 8872 7082 6379 2] Vuppala Naga Shravani, D/o. Sri. Vuppala Ravi Kumar, Aged about 33 years, Occ: Pvt. Employee, Aadhar No. 4775 6361 1508. Rep. By her GPA Holder/Natural Father, Sri. Vuppala Ravi Kumar, S/o. Late Sri. Vuppala Dubbarajaiah, (Vide Regd. GPA Doct. No. 6310/2024, dt. 23.10.2024 & Regd. GPA doct. No. 6311/2024, dt. 23.10.2024 Registered at SRO, Ghatkesar) 3] Sri. Vuppala Sai Sharan Kumar, S/o. Sri. Vuppala Ravi Kumar, Aged about 31 years, Occ: Pvt. Employee, Aadhar No. 7111 3377 8176. Rep. By her GPA Holder/Natural Father, Sri. Vuppala Ravi Kumar, S/o. Late Sri. Vuppala Dubbarajaiah, (Vide Regd. GPA Doct. No. 6310/2024, dt. 23.10.2024 & Regd. GPA doct. No. 6311/2024, dt. 23.10.2024 Registered at SRO, Ghatkesar)
All are residents of H.No. 2-2-1152, New Nallakunta, Tilak Nagar, Amberpet, Hyderabad. Telangana State. ....Plaintiffs
AND
1] The Tahsildar, M.R.O. Ghatkesar, Medchal Malkajgiri District. Telangana State. 2] To All Concerned ....Defendants
Whereas the above named Plaintiffs have filed an suit for Declaration of legal heir of deceased Late Smt. Vuppala Prameela Rani vide O.S. No. 955 of 2024 against the Tahsildar, M.R.O. Ghatkesar, Medchal Malkajgiri District, Telangana State & All concerned. The above suit is posted on 04-02-2025 at 10.30 am praying to declare the Plaintiffs as the legal heirs of Late Smt. Vuppala Prameela Rani. If any person, persons or any Lending institutions statutory authorities are having any claims or having any objections are hereby called upon to appear before the Hon'ble Court on the above mentioned date with all details and legally valid documents on which they rely upon., failing which Hon'ble Court shall proceed without any further notice and that subsequently thereafter No claims whatsoever and any objections shall be valid nor entertained.
(By order of the Hon'ble Court)
P. BHOOCHAKRAPANI, ADVOCATE Off:,4-8-667, Mahankali Temple Street, Gowliguda, Hyderabad 500012. T.State. Cell: 9347011832

# జిల్లాలోని 50 శిశు సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు వివిధ రకాల సర్టిఫికెట్ల ప్రదానం

## -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శిశు సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు భవిష్యత్తులో విద్య,ఉపాధిపరంగా ఇబ్బందులు కలుగకుండా వారికి తగిన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వివిధ రకాల సర్టిఫికేట్లను అందించి, హైదరాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శిశు సంరక్షణ సంస్థల్లో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు ధృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని 50 (6 ప్రభుత్వ,44 ప్రైవేట్) శిశు సంరక్షన కేంద్రాల్లో 2300 మందకిపైగా పిల్లలు ఉన్నారని,నేడు హైదరాబాద్ జిల్లాలోని శిశు కేంద్రాల్లో 1330 మందికిపైగా వివిధ రకాల గుర్తింపు,విద్యాపరమైన,కుల,నివాస,ఆధార్ తదితర సర్టిఫికేట్‌ఇచ్చే కార్యక్రమం చేపట్టినందుకు జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సర్టిఫికేట్ పొందుతున్న వారికి భవిష్యత్‌లో అంతా మంచే జరగాలని, జీవితంలో ఏన్నో ఇబ్బందులు ఏదుర్కొంటున్న మీకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందన్నారు. భవిష్యత్ కార్యక్రమాల్లోకూడా ఉపాధి ఇతర రంగాల్లోకూడా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇప్పుడున్న 50 శిశు సంరక్షణ కేంద్రాల్లో ఆరు ప్రభుత్వం నడుపుతుందని,మిగతా వాటికి కూడా ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. ఇలాంటి ప్రక్రియ దేశంలో ఏక్కడ లేదని,హైదరాబాద్ రాష్ట్ర రాజధాని కాకుండా కాస్మోపాలిటన్ సిటీ అని ఇక్కడ అన్ని రకాల ప్రాంత ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారన్నారు. అనాధ పిల్లల విషయంలో ప్రజా పాలన ప్రభుత్వం మంత్రులు,అధికారులు సానుకూలంగా ఉన్నారని,ఏదైనా సమస్య లు వస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ హైదరాబాద్ జిల్లాలో 50 శిశు సంరక్షన కేంద్రాల్లో 2300 మంది పిల్లలు ఉన్నారని,వారు చిన్న వయస్సులోనే సమస్యలు,ఇబ్బందులకు గురికాకుండ వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడంతోపాటు సహాయ సహకరాలు అందించడం వారికి హక్కు,గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రతి చిన్నారికి జనన, కుల, ఆధార్, ఇన్‌కమ్ తదితర 8రకాల ధృవీకరణ పత్రాలను జి.హెచ్.ఎం.సి.,రెవెన్యూ,వైద్య,శిశు సంక్షేమ శాఖల సహాకారంతో వారం రోజులపాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి,శిశు కేంద్రాల్లోనే పిల్లలకు విద్య, ఉపాధికి ఇబ్బందులు కలుగకుండా ఉంచేందుకు 1330 మంది పిల్లలకు సర్టిపికేట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, డి.ఆర్.ఓ. ఈ .వెంకటాచారి,కార్పొరేటర్ విజయారెడ్డి, సి.డబ్ల్యు.సి. ఛైర్‌పర్సన్ శైలజ,యూనిసెఫ్ ప్రతినిధి సోని జార్జ్‌రెడ్డి,డి.బ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి బండి రమేష్ కృషి





అల్లాపూర్, మేజర్‌న్యూస్ :కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మండి రమేష్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మితో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ సీనయర్ నాయ కుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి అన్నారు. బుధవారం మేయర్, బండి రమేష్, జోనల్ కమిషనర్‌అపూర్వ చౌహన్, కార్పొ రేటర్ సబిహాబేగం కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్ ఇ బ్లాక్, రాజీవ్ గాంధీనగర్, సఫ్దార్‌నగర్, సర్వేనంబర్ 18 తదితర ప్రాంతాల్లో పర్యటించి సమ స్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరింటి మస్తాన్ రెడ్డి, విఠల్‌రెడ్డి, రవీందర్ ముదిరాజ్, నరసింహా యాదవ్, కనకయ్య ముదిరాజ్, జమీ ల్, జావీద్, అబ్దుల్లా, పల్లపు వేణు, నాజీర్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బాలాజీనగర్ పరిధిలోని గురువారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఇ భీమలింగప్ప తెలిపారు. 11 కెవి ఫీడర్ పరిధిలోని హుడాట్రేక్‌పార్క్ సబ్‌స్టేషన్ పరిధిలోని చెట్లకు పెరిగిన కొమ్మలు విద్యుత్ తీగలకు అంతరాయం కలగకుండా చూసేందుకు గురువారం చెట్ల నరికివేత కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యహ్నం 2గంటల వరకు శివశక్తి నగర్, జనతానగర్ వార్డు ఆఫీసు, మారుతీ నగర్, టి.అంజయ్యనగర్ పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు. అలాగే 11కెవి న్యూ ఫోర్త్ ఫేజ్ ఫీడర్ కైత్లాపూర్ సబ్‌స్టేషన్ చెట్ల నరికివేత కారణంగా మధ్యాహ్నం 2గం నుంచి సాయంత్రం 5గం వరకు కెపిహెచ్‌బి 5 ఫేజ్, 4 ఫేజ్‌లలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉందని తెలిపారు.

# బడుగుల బాసటగా నేటి దిన పత్రిక సూర్య

- నిష్పక్షపాత వార్తా కథనాలు సూర్య సొంతం
- సూర్య ఎల్బీనగర్ నూతన సంవత్సరం క్యాలెండర్

## ఆవిష్కణలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం – మేజర్‌న్యూస్ః ప్రజలకు – ప్రభుత్వాలకు వారధిగా ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న పత్రికల పాత్ర ఎంతో కీలకమైనదని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమంతో పాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడ్డ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వారిలో చైతన్యం తీసుకురావడం కోసం నేటి దిన పత్రిక సూర్య చేసిన కృషి ప్రతి ఒక్కరు అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. వార్తా కథనాల ప్రచురణలో ఏ పార్టీకి కొమ్ముకాయకుండా ప్రజలకు నిష్పక్ష పాత వార్తా కథనాలను అందించడంలో సూర్య పత్రికది కీలక పాత్ర అని ఆయన పేర్కొన్నారు. నూతన సంవత్సరం (2025) ఎల్బీనగర్ నియోజకవర్గం క్యాలెండర్‌ను ఆయన బుధవారం సాగర్ కాంప్లెక్స్‌లోని విశ్వకర్మ మహాసభ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచిని, చెడును ప్రచురించి సమాజ ఉన్నతి కోసం శాంతి సమాజ నిర్మాణం కోసం, ప్రజల అభ్యున్నతి కోసం నేటి దిన పత్రిక చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. సమాజాభివృద్దితో పాటు ప్రభుత్వ ఫలాలు ప్రజలందరికి అందించడం కోసం పత్రికల అవసరం ఎప్పటికి ఉంటుందని, ఉండాలని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాద్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి, సీనియర్ నాయకులు కౌలె లోకనాథం, సూర్య దిన పత్రిక సీనియర్ జర్నలిస్ట్ బెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

## శ్రీ కోధి నామ సంవత్సర భనుర్మాస వ్రత మహోత్సవాలు

జనప్రియ హోమ్స్ శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 10 వ తేదీ ఏకాదశి – స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం

13వ శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట జనప్రియ హోమ్స్ కాలనీలోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శ్రీ కోధి నామ సంవత్సర భనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా డిశంబర్ 16 వ తేదీ నుండి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రత్యేకంగా ఈనెల 10 వతేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, విశేష పుష్పాలంకరణ – ప్రత్యేక పూజలు 11వ తేదీ ఉదయం కూడారై పాశరం, 108 గంగాళం లతో ప్రత్యేక పాయస నివేదన, 13వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం భక్తుల ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ఛైర్మన్ పి.వి. నర్సింహ్మారావు తెలియజేశారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా ఆలయంలో జరుగుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని పి.వి నర్సింహ్మారావు తెలిపారు.

# లైఫ్‌స్టైల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ బ్రిగేడ్ గేట్ వే



కొండాపూర్,మేజర్ న్యూస్ : బ్రిగేడ్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్లోని కొకాపేట్లో బ్రిగేడ్ గేట్వే, నియోపోలిస్ ప్రాజెక్ట్ను ప్రారంభించింది. సుమారు 10 ఎకరాల్లో విస్తరించిన ఈ మిక్స్‌–యూస్ డెవలప్మెంట్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, బ్రిగేడ్ రెసిడెన్సెస్, 300+ కీస్ ఇంటర్కాంటినెంటల్ హోటల్, మరియు ఒరియన్ లైఫ్స్టైల్ మాల్ ఉన్నాయి.బ్రిగేడ్ రెసిడెన్సెస్:ఇది 58 అంతస్థులతో సుమారు 600 ప్రీమియం రెసిడెన్సులను కలిగి ఉంటుంది. 3,300 కోట్ల విక్రయ సామర్థ్యం ఉంది.ఆధునిక సౌకర్యాలు: సౌర శక్తి ఉత్పత్తి, తుఫాను నీటి సంరక్షణ, మరియు నీటి వునర్వినియోగానికి ఆన్సైట్ శుద్ధి ప్లాంట్తో గ్రీన్ సర్టిఫికేట్ డెవలప్మెంట్.కమర్షియల్ టవర్ 212 మీటర్ల ఎత్తుతో హైదరాబాద్ స్కైలైన్కు ఒక చిహ్నంగా నిలుస్తుంది.ఒరియన్ మాల్ (మొదటి 7 అంతస్తులు), వరల్డ్ ట్రేడ్ సెంటర్ (22 అంతస్తులు), ఇంటర్కాంటినెంటల్ హోటల్ (12 అంతస్తులు), మరియు సర్వీస్ రెసిడెన్సుల కోసం 2 అంతస్తులతో ఈ భవనం ఆకర్షణీయంగా ఉంటుంది.వరల్డ్ ట్రేడ్ సెంటర్ బ్రిగేడ్ గ్రూప్ యొక్క నాలుగవ వరల్డ్ ట్రేడ్ సెంటర్. 4,000 చదరవు మీటర్ల ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉంటుంది అధునాతన సాంకేతిక మరియు భద్రతా ప్రమాణాలు.కస్టమైజ్డ్ లగ్జరీ ప్రతి అపార్ట్మెంట్లో ప్రత్యేకమైన ప్యానోరమిక్ డెక్స్.విస్తృతఎత కారిడార్లు మరియు ఏ రెండు అపార్ట్మెంట్లు ఒకదానికొకటి ఎదురుగా లేకుండా రూపొందించబడ్డాయి.బ్రగేడ్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసూర్ మాట్లాడుతూ, బ్రిగేడ్ గేట్వే ప్రాజెక్ట్ను బెంగళూరులో విజయవంతమైన మోడల్ ఆధారంగా రూపకల్పన చేశాము. ఇది మానవ అభివృఎద్ధి మరియు స్థిరత్వానికి మా నిబద్ధతకు నిదర్శనం. హైదరాబాద్లో ఈ ప్రయాణం కొనసాగిస్తూ, మా ప్రాథమిక లక్ష్యం ఆవిష్కరణ, స్థిరత్వం, మరియు సమాజ కేంద్రిత అభివృఎద్ధులపై ఉండనుంది.ఈ ప్రాజెక్టో 10,000 మంది ఉద్యోగులు మరియు 3,000 మంది నివాసితుల కదలికతో, బ్రిగేడ్ గేట్వే హైదరాబాద్ నగరంలో ఒక చిహ్నంగా నిలుస్తుంది.

# దశలవారీగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తా : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో బైరాములగూడ సాయి నగర్ కాలనీ రూ.43 లక్షల తో బైరమ్మగూడ సాయి నగర్ కాలనీ లో ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో లెవెల్ సరి చూసుకుంటూ రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వీలైనంత త్వరగా సిసి రోడ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చంపాపేట్ డివిజన్లో దశలవారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామనీ పేర్కొన్నారు. 24 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ అధికారులను కోరారు.
కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తో నిధులను సమీకరించి చంపాపేట్ డివిజన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎ.ఈ సురేష్, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, రాజేందర్, నర్సింహారెడ్డి, కొక్కొండ సూర్యప్రకాష్ గుప్త, సురేష్ రెడ్డి, శ్రీధర్ గుప్త, బిజెపి సీనియర్ నాయకులు క్రిష్ణ గౌడ్, రాఘవులు గౌడ్, శ్రావన్ కుమార్, వేణుగోపాల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి

**- ఏప్రిల్ 14 నుంచి దేశ వ్యాప్తంగా ఉద్యమాలు - ఎఐడిఆర్ఏం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్. నిర్మల్ కుమార్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాల్సిందేనని అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఎఐడిఆర్ఏం) జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.నిర్మల్ కుమార్ డిమాండ్ చేశారు. అమిత్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వ తేదీ నుంచి దేశ వ్యాప్త ఉద్యమం ప్రారంభించనున్నామని, ఆయన రాజీనామా చేసేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం, మగ్ధూంభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల నరసింహా, ఎఐడిఆర్ఏం జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్, జాతీయ కార్యదర్శి మారపాక అనిల్ కుమార్, డిహెచ్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసురత్నం, ఉపాధ్యక్షులు కె.సహదేవ్, కోశాధికారి ఆరుట్ల రాజ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ మాట్లాడుతూ .. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్ లో ఎఐడిఆర్ఏం జాతీయ 2వ మహాసభలు విజయవంతంగా జరిగాయని, ఈ మహాసభలో దేశ వ్యాప్తంగా దళితుల పై జరుగుతున్న దాడులు, విద్యా, నిరుదోగ్యం, ఉద్యోగాల్లో భర్తీలో రిజర్వేషన్లు పాటించకపోవడం, మహిళాపై అత్యాచారాలు, హత్యలు తదితర ప్రధాన సమస్యలపైచర్చించి ఉద్యమ కార్యచరణను రూపొందించుకోవడం జరిగిందని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. బాలనరసింహా మాట్లాడుతూ.. హైదరాబాద్ దళిత ఉద్యమానికీ వీడతీయ రాని చరిత్ర ఉందన్నారు. స్వాతంత్రానికి పూర్వమే హైదరాబాద్ దళితుల సాధికారితకు ఆది హిందూ మహాసభ పేరుతో భాగ్యరెడ్డి వర్మ సామాజిక ఉద్యమాలను చేపట్టారని తెలిపారు. ఏసురత్నం మాట్లాడుతూ ..




దళితులపై జరుగుతున్న ఆఘాత్యాలకు వ్యతిరేఖంగా ఈ మహాసభల్లో జాతీయ కౌన్సిల్తో పాటు నూతన న్యాయకత్వాన్ని ఎన్నకోవడం జరిగిందని చెప్పారు. తెలంగాణ నుంచి 7 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక , డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మారపాక అనిల్ కుమార్ ఎఐడిఆర్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికగా, రాష్ట్ర అధ్యక్షులు కె.ఏసురత్నం, ఉపాధ్యక్షులు కె.సహదేవ్, కోశాధికారి ఆరుట్ల రాజ్ కుమార్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైయ్యారు. అదేవిధంగా బోయిని అశోక్, సలిగంటి శ్రీనివాస్,పొనగంటి లావణ్యలు ఎన్నికైయ్యారు.
ఎఐడిఆర్ నూతన జాతీయ నాయకత్వం ఎన్నిక అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం నూతన జాతీయ నాయక్వతం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎ. రాంమూర్తి (పాండిచేరి), ప్రధాన కార్యదర్శిగా వి.ఎస్. నిర్మల్ కుమార్ (ఢిల్లీ), తిరిగి ఎన్నికైయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.సుబ్బారావు (ఆంధ్రప్రదేశ్) జానకి పాశ్వాన్,( బీహార్) మనోజ్ ఎడమన్నా( కేరళ), కార్యదర్శులుగా మారపాక అనిల్ కుమార్ (తెలంగాణ), మహాదేవ్ కుడే (మహారాష్ట్ర), లెనిన్ ( తమిళనాడు కోశాధికారిగా దేవి కుమారి (పంజాబ్)లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రతి దుకాణం ఎదుట డస్ట్ బిన్స్ ఉండాల్సిందే

**డస్ట్ బిన్స్ లేకుంటే రూ.5 వేలు జరిమానా, షాపు లైసెన్స్ రద్దు చేస్తాం : డీసీ జి.రాజు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్లపై చెత్త పారవేస్తే కఠిన చర్యలు తప్పవని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు హెచ్చరించా రు. ముఖ్యంగా దుకాణదారులు తమ దుకా ణం లేదా వ్యాపారానికి సంబంధించిన చెత్తా చెదారాన్ని రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ పార వేస్తున్నారని, ఇక నుంచి ఆ పద్దతికి స్వస్తి చెప్పి, విధిగా యజమానులు తమ దుకాణా ల ఎదుట డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకుని పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ పారి శుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి షాపు/వాణిజ్య సముదా యాల ఎదుట చెత్త డబ్బా లను ఏర్పాటు చేసుకొని ఆ చెత్తను జీహెచ్ఎంసీ ఆటో రిక్షా కార్మికులకే ఇవ్వాలని ఆయన సూచించారు. బుధవారం ఆయన, సహాయక వైద్య అధికారి డా.మంజులతో కలిసి మల్కాజిగిరిలోని ఓ షాపు దగ్గర చెత్త డబ్బాను ఏర్పాటు చేయించారు. "పరిసరాల ను పరిశు భ్రంగా ఉంచుదాం.. పర్యావ రణాన్ని కాపాడుదాం" అని డీసీ రాజు ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుకాణాల ఎదుట ఏర్పాటు చేసుకునే ఆ డబ్బా కనీసం 30 లీటర్ల సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. అస్సలు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోక పోవడం కానీ, లేదా ఏదో చిన్న డబ్బా, పాత బకెట్లు, పెయింట్ డబ్బాలు, థర్మాకోల్ డబ్బాలు, తట్టలు వంటివి ఏర్పాటు చేసుకుంటే కుద రదన్నారు. అలాంటి వాటిని అనుమ తిం చబోమని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఈ డబ్బాలను వెంటనే ఏర్పాటు చేసుకోక పోతే సదరు దుకాణదారులకు కనీసం రూ.5 వేలు జరిమానా (లేదా) షాపు లైసెన్స్ రద్దు చేసి షాపును మూసి వేయిస్తామ ని ఆయన హెచ్చరించారు. చెత్త డబ్బాను ఏర్పాటు చేసు కోవడంతో పాటు తప్ప కుండా, మీ దుకాణానికి సంబంధించిన చెత్త చెదారాన్ని బాధ్యతగా జీహెచ్ ఎంసీ స్వచ్ఛ ఆటో కార్మికులకు అందచేయాలని ఆయన సూచిం చారు. దీంతో రహదారులపై పడే చెత్త 70 శాతం వరకూ తగ్గిపోతుందన్నారు. మల్కాజి గిరి పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారులు అంద రూ చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకుని తమకు సహకరించాలని డీసీ రాజు కోరారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎచ్.ఎం.టి శాతవాహన నగర్ కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎంటి శాతవాహన నగర్ వెల్ ఫెయిర్ అసోసియేషన్ క్యాలండర్ ను కార్పొరేటర్ కి అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాలనీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## షేక్‌పేట మండల కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేటాయింపును నిష్పక్షపాతంగా ,పారదర్శకంగా జరగాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం షేక్‌పేట్ మండల కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కార్యాలయంలో సిబ్బంది హాజరు,ఇన్‌వార్డ్,అవుట్ వార్డు,కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ దరఖాస్తులను,ఆన్‌లైన్ డాష్ బోర్డు,రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజా పాలన అప్లికేషన్‌లు, ఆన్‌లైన్‌లో వచ్చిన టెక్నికల్ మిస్టేక్‌పై ఆరా తీశధారు. ఇన్‌వార్డు,ఔట్ వార్డు రిజిస్టర్ సరిగ్గా నిర్వహించడంలేదని మంత్రి అసంతృప్తిని వ్యక్తంచేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని,తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఖాళీగాఉన్న భవనాన్ని అంగన్‌వాడి లేదంటే ఇతర అవసరాలకోసం ఉపయోగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, తహసిల్దార్ అనితారెడ్డి,డిప్యూటీ తహసిల్దార్,ఆర్.ఐ.,వి.ఆర్.ఓ.లు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేర్ స్కూల్ 32వ వార్షికోత్సవం..



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థులను మార్కుల కొలమానంతో మాత్రమే చూడటం విద్యావ్యవస్థలో చెడు సంప్రదాయం ఉందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న ఇతర అంశాలపై ప్రోత్సహించేలా తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ 32వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదండరాం హాజరయ్యారు.. తమ సంస్థ గత 32 సంవత్సరాలుగా చదువు ఒక్కటే కాకుండా వాల్యూ ఎడ్యుకేషన్ మీద దృష్టి పెట్టమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు , స్కిట్స్ , వెస్ట్రన్ , ఫోక్ డాన్సులతో అలరించారు. ఈ వార్షికోత్సవంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమెండర్ ఏ.బీ భూషణ్ , నల్లకుంట కార్పొరేటర్ అమృత , ప్రెసిడెంట్ డాక్టర్ ఆవుల రాంచందర్ టీచర్లు నిర్మల , వెన్నెల, శిరీష , విజయ లక్ష్మి , మన్సీ జైన్, కీర్తి , రజిని , నిర్మల , లత , లావణ్య తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శిశు సంరక్షణ సంస్థలలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు ధ్రువీకరణ పత్రాలను ( సర్టిఫికెట్లు) ను హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జూబ్లిహిల్స్

# బహుళ లక్ష్యాలతో స్పాడెక్స్ మిషన్

## నైపుణ్యోపన్యాసంలో పేర్కొన్న ఎన్ఆర్ఎస్సీ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ






హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) డిసెంబర్ 30న అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పాడెక్స్ మిషన్ బహుళ లక్ష్యాలతో కూడుకున్నదని, భవిష్య పరిశోధనలకు మరింత ఊతమిచ్చేదని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్ సీ) పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ యలమంచిలి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇస్రో సంచలనా త్మక స్పాడెక్స్ మిషన్ తో సంబంధం ఉన్న అనేక సాంకేతిక సవాళ్లను ఆమె వివరించారు. స్పాడెక్స్ మిషన్ కేవలం ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాదని, స్పేస్ డాకింగ్ ప్రయోగంపై దృష్టి సారించిన సమగ్ర చొరవను సూచిస్తోందని పద్మజ ఉద్ఘాటించారు. పలు స్టార్టప్ లు, విశ్వవిద్యాలయాల సహకారంతో మొత్తం 24 పేలోడ్లతో ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంత మైతే ఉపగ్రహ తనిఖీ, మరమ్మతు, అంతరిక్ష శిథిలాల తొలగి ంపు, మానవ అంతరిక్ష కార్యక్రమాలు, అంతరిక్ష కేం ద్రాల నిర్మాణం, ఫార్మేషన్ ఫ్లయింగ్ తో సహా అనేక క్లిష్ట మైన విధులను సుల భతరం చేస్తుం దన్నారు. అధునాతన




డాకింగ్ మెకానిజమ్స్, సెన్సార్లు, యాక్యుయేటర్లు, ఖచ్చితమైన కక్ష్య నిర్ధారణ అల్గారిథమ్, స్వతంత్ర (అటానమస్) డాకింగ్ అల్గారిథమ్, ఇంటం ―శాటిలైట్ కమ్యూనికేషన్, పవర్ ట్రాన్స్ ఫర్ మెకానిజమ్స్ తో సహా స్పేస్ డాకింగ్ లో చేపట్టే పలు వినూత్న సాంకేతికతలను పద్మజ వివరిం చారు. అంతరిక్ష వాహక నౌక యొక్క స్వయంప్రతిపత్త డాకింగ్ కోసం రూపొందించబడి న స్వీయ-హోల్డ్ డౌన్ ఫీచర్ తో డ్యూయల్-లివర్ రిజిడైజేషన్ మెకానిజంను కూడా విశదీకరించారు. రెండెజౌస్, డాకింగ్, కాంపోజిట్ కంట్రోల్, అన్ డాకింగ్, నార్మల్ ఫేజ్ ఆపరేషన్ల దశలతో సహా డాకింగ్ టెక్నాలజీ ప్రదర్శనల క్రమాన్ని పద్మజ తెలియజేస్తూ, ఈ ఛేజర్, టార్గెట్ లు రెండేళ్ల పాటు సేవలందించేలా రూపకల్పన చేశారన్నారు. చివరగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాల ను కూడా నివృత్తి చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ ఎస్. కిషోర్ కుమార్ వందన సమర్పణ చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఖైరతాబాద్ డివిజన్‌లో గాంధీనగర్‌లో సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ విజయ రెడ్డి పర్యటన

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల గాంధీ నగర్ వాసులు గత కొన్ని రోజులుగా కలుషిత నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు విషయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆమె వెంటనే స్పందించారు. బుధవారం రోజు గాంధీ నగర్ను సందర్శించిన విజయ రెడ్డి , వాటర్ వర్క్స్ డీజీఎం సరిత , మేనేజర్ నదీమ్ లతో కలిసి సమస్యను పరిశీలించారు. కలుషిత నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, బస్తీవాసులు పాల్గొన్నారు. గాంధీ నగర్ ప్రజల సమస్యను ప్రాధాన్యంగా తీసుకొని చర్యలు చేపట్టిన కార్పొరేటర్ విజయ రెడ్డి తక్షణ మే స్పందించినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రాధాన్యమని విజయ రెడ్డి పేర్కొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆమె వారికి హామీ ఇచ్చారు.



## అంబేద్కర్ వర్సిటీ ఉపకులపతి ఘంటా చక్రపాణిని సన్మానించిన విశ్రాంత అధ్యాపకులు

### యూనివర్సిటీ అభివృద్ధికి రిటైర్డ్ అధ్యాపకుల సలహాలు తీసుకుంటాం : ప్రొ. ఘంటా చక్రపాణి

### పరిశోధక విద్యార్థుల ఉపయోగార్థం పదవీ విరమణ పొందిన టీచర్లకు ఆఫీస్ వసతి కల్పిస్తాం



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: విశ్వవిద్యాలయ సర్వతో ముఖాభివృద్ధికి విశ్రాంత అధ్యాపకుల సూచనలు, సలహాలు తీసుకుంటామని, వారి అమూల్యమైన అనుభవాన్ని ఉపయోగిం చుకోవాలని యూనివర్సిటీ భావిస్తోందని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. విశ్రాంత అధ్యాపకుల దగ్గర పరిశోధనలు చేసే విద్యార్థులకు ఉపయోగపడేలా విశ్వవిద్యాలయంలో వారికి అవసరమైన కార్యాలయ వసతి కల్పిస్తామని ఆయన వెల్లడించారు. విశ్రాంత అధ్యాపకుల సంక్షేమ సంఘం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణిని బుధవారం విశ్వవిద్యా లయ ప్రాంగణంలో సన్మానిం చారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ విశ్వవిదా ్యలయ మాజీ ఉప కులపతి ప్రొ.వి. ఎస్ .ప్రసాద్,కృష్ణా విశ్వవిద్యాలయ మాజీ ఉపకు లపతి ప్రొ. వి.వెంకయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ.ఎస్.వి.రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి ప్రొ.సి. వెంకటయ్య, మాజీ రిజిస్ట్రార్లు ప్రొ.నాగరాజు నాయుడు, ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, మాజీ డైరెక్టర్లు ప్రొ.పుష్పా రామకృష్ణ, ప్రొ.జ్ఞాన ప్రసూన, ప్రొ.గిరిజా నేతి, ప్రొ.కె.సతీష్ రెడ్డి, ప్రొ.ఎం.ఎస్.హయత్; డా.మల్లా రెడ్డి, ప్రొ.మధుసూధన్ రెడ్డి, ప్రొ.గుంటి రవి, ప్రొ.సరస్వతీ రావు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్.విజయా కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.



## అర్హులు అందరికీ ఇండ్లు అందేలా చూడాలి

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి పార్టీలకతీ తంగా అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా చూడాల్సిన బాధ్యత అధికా రులదేనని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. మౌలాలి డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ చేపట్టిన నేపథ్యంలో బుధవారం ఆమె మున్సిపల్ యుసీడి అధికారి పుష్ప, సర్వే చేస్తున్న ఆర్పీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సర్వే నిష్పక్షపాతంగా చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రత్యేక చొరవ తీసుకో వాలన్నారు. సర్వేలో వచ్చిన వివరాలన్ని కంప్యూటర్ లో నమోదు చేయాలని, వార్డు సభలలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆమె సూచించారు. డివిజన్ లో ఇండ్లు, లేని వారికి ఇవ్వలేదన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కార్పొరేటర్ సూచించారు.

## లైబ్రరీలో అన్నదానం



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ కె.సుభాష్ చంద్రారెడ్డి 20 వ వర్ధంతి సందర్భంగా చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ లో చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలతో ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ మాజీ రాజ్యసభ సభ్యులు డా: కె.వి.పి రామచంద్ర రావు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాదాపు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి కుమారులు మనోజ్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్ర రెడ్డి ఆశయాల కోసం ప్రతి సంవత్సరం 20మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం తమవంతు గా ఆర్థిక సహాయం చేస్తున్నాము అని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం విద్యార్థుల కోసం సుభాష్ చంద్ర రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్ర తేజ రెడ్డి , ప్రణవ్ శివకుమార్ గౌడ్ రామారావు లక్ష్మణరావు పాల్గొన్నారు.:
ముషీరాబాద్ మేజర్ న్యూస్

## తెనాలి డబుల్ హార్స్ ఇండస్‌ఫుడ్ 2025లో భాగస్వామ్యం




హైదరాబాద్, జనవరి 2025: ఢిల్లీ ఇండియా ఎక్స్పోజిషన్ మార్ట్లో జనవరి 8న ప్రారంభమైన ఇండస్ఫుడ్ 2025లో తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ పాల్గొంది. ఈ ప్రదర్శనలో 20 దేశాల నుంచి 1,800 పైగా ప్రదర్శకులు, 5,000 అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. తెనాలి డబుల్ హార్స్ చైర్మన్ మోహన్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామీణ ఆహార పదార్థాలను గ్లోబల్ మార్కెట్కు పరిచయం చేయడంలో ఈ వేదిక కీలకంగా నిలుస్తుందని తెలిపారు. ఆహార ప్రాసెసింగ్లో నాణ్యతకు మార్గదర్శకంగా నిలిచిన తెనాలి డబుల్ హార్స్, భారత గ్రామీణ ఆహార సంస్కృతిని ప్రపంచానికి చాటించడంపై దృష్టి పెట్టింది. 2005లో స్థాపించబడిన తెనాలి డబుల్ హార్స్, ఉత్తమ నాణ్యత గల పప్పుల ఉత్పత్తితో పాటు సామాజిక బాధ్యతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటోంది.

# అంబేద్కర్ సమాధి చైతన్య భూమి సందర్శనతో తన జన్మ చరితార్థం అయ్యింది ..

## ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య పేర్కొన్నారు. ముంబై పర్యటనలో భాగంగా రెండవ రోజు ముంబాయి దాదర్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి చైత్య భూమిని నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్, కురుమ సంఘం ముంబై ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. ఈమేరకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గదర్శకంలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ చైత్య భూమిని మహామహులు సందర్శించడం జరిగిందని, తాను ఈరోజు చైత్య భూమిని సందర్శించడం సంతోషకరంగా ఉందన్నారు. మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధిని సందర్శించి నివాళులర్పించడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. సమాధిని సందర్శించడంతో నా జన్మ ధన్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్, కురుమ సంఘం ముంబై గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య, జట్ట కృష్ణ, కుండే చంద్రయ్య, జూకంటి రామ్ చందర్, అధ్యక్షుడు గవ్వల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఐల చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి మోటెసిద్దులు, కోశాధికారి కంచర్ల గణేష్, సలహాదారులు మలగ వెంకటేష్, గాదరి మల్లేష్, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమాలియా కుర్రాడి ప్రాణాలను కాపాడిన మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వైద్యుల సర్జికల్ నైపుణ్యం..



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తీవ్రస్థాయిలో అన్నవాహిక కుంచిం చుకుపోవటంతో బాధపడుతున్న సోమాలియాకు చెందిన 13 ఏళ్ల బాలుడికి విజయవంతంగా చికిత్స చేసి అద్భుతమైన వైద్యలో మైలురాయిని దాటింది, హైటెక్ సిటీ మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్. ఈ యువకుడు వయస్సుకు తగ్గట్టుగా 50 కిలో గ్రాముల ఆరోగ్యకరమైన బరువు ఉండాల్సి ఉండగా కేవలం 19 కిలో గ్రాముల బరువు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. లాలాజలాన్ని మింగటం కూడా సమస్యగా పరిణమించటం వల్ల ప్రాణాంతక సమస్యలను ఎదుర్కొన్నాడు, ఇది నిరంతర పోషకాహార లోపం, ఎదుగుదల వైఫల్యానికి దారితీసింది. రోగి యొక్క పరిస్థితిని బహుళ ఎండోస్కోపిక్ విస్తరణలతో మెరుగుపరచటానికి గతంలో ప్రయత్నించారు,కానీ మింగలేకపోవటం అనే సమస్యగా మారింది.

మెడికవర్ లోని అంకితమైన మల్టీడిసిప్లినరీ బృందం అతని మొత్తం ఆరోగ్యాన్ని పెంపొందించటంతో పాటు,ఆహారం మింగేలా అతని సామర్థ్యాన్ని పునరుద్ధరించడానికి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స పరిష్కారాన్ని రూపొందించింది.సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధుమోహన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో రెట్రోస్టెర్నల్ విధానం ద్వారా పెద్దప్రేగు మార్పిడి జరిగింది. దీనిలో భాగంగా గొంతు దగ్గర అన్నవాహిక సరిచేయటం తో పాటుగా ఉదరం లోపల డిస్టల్ కోలో-గ్యాస్ట్రిక్ అనస్టోమోసిస్,



సౌకర్యవంతమైన పనితీరు, వాహక సాధ్యతను నిర్ధారించడానికి కోలో-కోలిక్ అనస్టోమోసిస్ చేశారు. రికవరీ సమయంలో పోషకాహార అవసరాలకు మద్దతు ఇవ్వడానికి, ఫీడింగ్ జెజునోస్టోమీ కూడా నిర్వహించబడింది. ఈ శస్త్రచికిత్సకు అసాధారణమైన ఖచ్చితత్వం, బృందంగా కలిసి పనిచేయడం శస్త్రచికిత్స అనంతర ప్రణాళిక అవసరం పడుతుంది.దీనిని డాక్టర్ కిషోర్ రెడ్డి వై,కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగి, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, నియోనాటాలజిస్ట్ డాక్టర్ జనార్దన్ రెడ్డి. వి, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ ఇంటెన్సివిస్ట్ ల బృందం ఈ శస్త్రచికిత్స చేసినట్లు వెల్లడించారు.ఈ బాలుడు ప్రస్తుతం కోలుకుంటున్నాడు, ఆహారాన్ని తీసుకోవడం జరుగుతుంది. బరువును తిరిగి పొందుతున్నాడు. ప్రపంచ స్థాయి పీడియాట్రిక్ కేర్ అందించడంలో మెడికవర్ నిబద్ధతను ఈ కేసు ఉదహరిస్తుంది. ఈ సంక్లిష్ట మైన కేసు యొక్క విజయవంతమైన ఫలితం అరుదైన సవాలుగా ఉన్న వైద్య పరిస్థితులను పరిష్కరించడంలో ఆసుపత్రి నైపుణ్యాన్ని వెల్లడిస్తుంది. మెడికవర్ హెల్త్‌కేర్‌లో నూతన ప్రమాణాలను ఏర్పరుస్తూనే ఉందని తెలిపారు.

# టీజీబీసీఎల్‌కు యునైటెడ్ బేవరేజెస్ సరఫరా నిలుపుదల

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో గణనీయంగా పేరుకుపోయిన నష్టాలతో పాటుగా కొనసాగుతున్న నిర్వహణ నష్టాల కారణంగా తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కు సరఫరాలను వెంటనే నిలిపివేయాలని తాము నిర్ణయించుకున్నామని యునైటెడ్ బేవరేజేస్ లిమిటెడ్ (యుబీఎల్) ప్రతినిధి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తమ ఉత్పత్తులకు అందించే బేస్ ధరలలో పెరుగుదల లేదని, దీని ఫలితంగా నష్టాలు పెరిగిపోయి, రాష్ట్రంలో మా కార్యకలాపాలు నిర్వహించలేని రీతికి చేరాయన్నారు. తమ వాటాదారులందరి ప్రయోజనాలను కాపాడటానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని, ప్రతి బీర్‌నూ నష్టానికి విక్రయించాల్సి రావటంతో, తమ కార్యకలాపాలను కొనసాగించడం భరించలేనిదిగా మారిందన్నారు. అదనంగా, టీజీబీసీఎల్‌కి చేసిన సరఫరాలకుగానూ బకాయిలు విపరీతంగా పేరుకుపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయన్నారు. బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) పరిశ్రమ వ్యాప్త సవాళ్లకు సంబంధించి పరిష్కారాల కోసం ప్రభుత్వానికి అనేక మార్లు అభ్యర్థనలు చేసిందని, ద్రవ్యోల్బణానికి తగినట్లుగా ధరల పెంపును కోరింది, కానీ దురదృష్టవశాత్తు, నేటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. ఈ క్లిష్ట సమయంలో తమ ఉద్యోగులకు మద్దతు ఇవ్వడానికి తాము కట్టుబడి ఉన్నామని, వారి కృతషిని ఎంతో అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయానికి ఏటా రూ. 4,500 కోట్ల కంటే ఎక్కువ తమ కంపెనీ అందిస్తుంది. ఆర్థిక ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులు, కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి నిబద్ధతతో మా బీర్ నిరంతరాయ సరఫరాను తాము చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, జీవనోపాధిని కాపాడేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి తమ ఉత్పత్తుల యొక్క నిరంతర లభ్యత కోసం కలిసి పనిచేయాలని తాము కోరుకుంటున్నట్టు చెప్పారు.

# స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఆహ్వానం

దుందిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ గ్రామంలోని మల్లప్పగారి దేవుని బావి దగ్గర ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కళ్యాణ మహోత్సవ వేడుకలకు బుధవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, హరినాథ్ రెడ్డిలు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలి

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నాణ్యత ప్రమాణాలతో అభివృాఎద్ధి పనులను చేపట్టాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్రామ్గూడలో రూ.40 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం అధికారులు,స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృాఎద్ధి పనులను చేపట్టాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలతో సకాలంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృా ఎద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, తిరుపతి,సీనియర్ నాయకులు, కిషన్ గౌలి, సుమన్,శ్రీకాంత్ రెడ్డి, బాబ్లీ సింగ్, రాజు, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఆహ్వానం



దుందిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ గ్రామంలోని మల్లప్పగారి దేవుని బావి దగ్గర ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కళ్యాణ మహోత్సవ వేడుకలకు బుధవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, హరినాథ్ రెడ్డిలు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ మందిర్ ట్రస్ట్ వారి నూతన ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ పాల కృాఎష్ణ ఆహ్వానించారు. **నిజాంపేట్ మేజర్ న్యూస్**

# ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించాలి

## రాష్ట్ర మంత్రి-సమాచార శాఖ కమిషనర్‌ల చేతులమీదుగా కెమెరాను అందుకున్న హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ కలీం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం తరపున అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్రస్థాయి ఉద్యోగులకు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను రాష్ట్ర మంత్రివర్యులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా,క్షేత్రస్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందజేయడంవల్ల ఏప్పటి కప్పుడు కార్యక్రమాలకు సంబంధి ంచిన ఫోటో, వార్తలు మీడియాకు సులువుగా అందిం చేందుకు ఎంతో వీలుకలుగు తుందన్నారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందజ ేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి కమీషనర్ తెలిపారు. రాష్ట్ర సమాచార పౌర సంబం ధాల శాఖ కమీషనర్ డా. హరీష్ ప్రసంగిస్తూ క్షేత్రస్థా యిలో రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఏమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటూ ప్రభుత్వ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా. హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ డా. హరీష్ చేతులమీదుగా హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ కలీం నూతన కెమెరాలను అందుకున్నారు.

# రజక సంఘ మహిళా అధ్యక్షురాలుగా పి నవ్య దేవి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రజక సంఘ మహిళా అధ్యక్షురాలుగా పి నవ్య దేవి నియమితురాలైన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పి నవ్య దేవిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పు బిక్షపతి, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రమా,ఎం సత్యవతి, ఎన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఉర్సు ఉత్సవాలు హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ముస్లిం సోదరులు ఆరాధ్య దైవంగా భావించే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖ్వాజ గరీబ్ నావజ్ దర్గా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన గంధం, చాదర్ నెహ్రూనగర్ కమిటీ హాల్ వద్ద నుండి ఊరేగింపుగా భక్తి శ్రద్దలతో దర్గా వరకు చేరుకుని ఖ్వాజ గరీబ్ నావాజ్ బాబా కు కార్పొరేటర్ రాగం సమర్పించారు. అనంతరం దర్గాను దర్శించి చాదర్, పూల మాలలు కప్పి ముస్లిం పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం దర్గా నిర్వాహకులు కార్పొరేటర్ ను శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉర్సు ఉత్సవం మత సామరస్యాలకు ప్రతీక అని అందరు కలిసికట్టుగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో ఉర్సు ఉత్సవాలను జరువుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో గౌరవ సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రజాక్, దస్తగిర్, ఖాజా, రియాజ్, నవాజ్, జానీ, ఇజాజ్, ఈల్యాస్, నూర్, అబ్దుల్ గని, యూనుస్, ఇన్ఫాన్, ముసలయ్య, రవి, వెంకటేష్, సత్యనారాయణ, సైదులు, మహిళలు దివ్య, నిరూప స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ యూత్ నాయకులు చేసిన దాడికి నిరసనగా మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ లో జాతీయ రహదారిపై స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చకపోగా, డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఇలాంటి ఘటనకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, ఎల్ బి నగర్ నియోజకవర్గ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నీళ్ల అంజనకుమార్ గౌడ్, మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్,యంజాల జగన్,కడారి యాదగిరి యాదవ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈసీ నగర్ సొసైటీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్ గౌడ్



కాప్రా,మేజర్ న్యూస్..ఎన్నికల అధికారి డిప్యూటీ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య అధ్వర్యంలో సోసైటీ ఎన్నికలలో డైరెక్టర్లుగా గెలుపోందిన వారికి ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షురాలిగా సిహెచ్ పద్మిని,కార్యదర్శిగా జగ్గారాజు, కోశాధికారిగా ఇందిర,కార్యవర్గ సభ్యులుగా బిక్షపతి,ఏవీఎస్ వర్మ,బాల య్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బూడిద శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ వాసులు,అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీ సమగ్ర అభివృద్ధికి తగిన కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు సర్వేపై కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సమీక్ష



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధి బస్తీలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియపై కార్పొరేటర్ సీఎన్.రెడ్డి బుదవారం సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ శాఖ ఎస్ఎఫ్ఏ, ఆర్‌పీ, ట్యాక్స్ విభాగం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎన్.రెడ్డి మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులు, నేటి వరకు ఎన్ని పూర్తి చేశారు అన్న వివరాలు సేకరించి సాధ్యమైనంత త్వరలో సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బంది కి ఆయన సూచించారు. 12747 దరకాస్తుల్లో 2000లకు పైగా ఇంటింటి సర్వే పూర్తి చేయడం జరిగింది. మున్సిపల్ శాఖ అధికారులు, తదితర విభాగంకు చెందిన 16 మంది సిబ్బంది ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలియజేస్తు మిగితా దరఖాస్తుల సర్వే ప్రక్రియ నిత్యం కొనసాగుతుందని సామావేశంలో పాల్గొన్న అధికారులు సీఎన్.రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు అజయ్‌బాబు, శ్రీనివాస్, హేమలత, రవిందర్, రాజశేఖర్, ట్యాక్స్ శాఖ అధికారి వినయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## : అధికారులను ఆదేశించిన అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్‌ఎంసి పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో బుధవారం శానిటేషన్ నిర్వహణ పై ఏ.ఎం.హెచ్.ఓ లు, ఎస్.డబ్ల్యూ.ఎం డిప్యూటీ ఇంజనీర్లు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని సర్కిళ్లలో శానిటేషన్ పనులు, చెత్త సేకరణ, పారిశుధ్య పనుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా నగరాన్ని స్వచ్ఛమైన, ఆకర్షనీయమైన పరిశుభ్ర నగరంగా రూపొందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్రజలను శుభ్రత పట్ల చైతన్య పరచాలన్నారు. నగరంలోని అన్ని కాలనీలు, బస్తీలు ప్రధాన రహదారుల శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యాపార సముదాయల వద్ద చెత్త పడేయకుండా ప్రతి షాప్ ముందు తప్పనిసరిగా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకునేలా దుకాణదారులను ప్రోత్సహించాలన్నారు. అట్టి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆటోలను అనుసంధానం చేయాలని సూచించారు. అదేవిధంగా కమర్షియల్ షాప్స్ ఉన్న ఏరియాలో క్రమం తప్పకుండా ఉదయం వేళలో తనిఖీలు చేయాలని ఏ.ఎం.హెచ్.ఓ లకు సూచించారు. డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోకుండా చెత్తను పడేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలను విధించాలని సూచించారు. ప్రతి రోజు జనరేట్ అవుతున్న చెత్తను సమర్థవంతంగా సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్ పై అవగాహన కల్పించి, వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సి అండ్ డి వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్ లను సందర్శించాలని తెలిపారు. నగర శుభ్రత కోసం అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములయ్యేలా చైతన్య పరచాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, ఏ.ఎం.హెచ్.ఓ లు, ఎస్.డబ్ల్యూ.ఎం అధికారులు, రాంకీ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ అభివృద్దే ప్రధాన ధ్యేయం : యుగంధర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాలానగర్ అభివృాఎద్దే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృాఎషి చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నగరాభివృాఎద్ధికి పెద్దపీట వేస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు ఆసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, సీనియర్ నాయకులు వులి శ్రీకాంత్ పటేల్, వులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్, ముక్తార్ అహ్మద్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్, శేఖర్, రవిగౌడ్, బిఎస్ఎస్ఎన్ కుమార్, సదాగౌడ్, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

### మాదాపూర్లో భారీ అగ్నిప్రమాదం

## కృష్ణ కిచెన్ రెస్టారెంట్లో ఎగసిన మంటలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. డీ మార్ట్ ఎదురుగా ఉన్న కృాఎష్ణ కిచెన్ రెస్టారెంట్ లో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కస్టమర్లు, వర్కర్లు బయటకు పరుగులు తీశారు. వెంటనే ఫైర్ సేఫ్టీ అధికారులకు రెస్టారెంట్ యాజమాన్యం సమాచారం అందించారు. అగ్నిప్రమాదం సంభవించడంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో హోటల్ భోజనానికి వచ్చిన కస్టమర్లు భయభ్రాంతులకు గురయ్యారు. భోజనాన్ని వదిలి బయటకు పరుగులు తీశారు. దీనిపై మాదాపూర్ ఫైర్ ఆఫీసర్ మహ్మద్ అబ్దుల్ ఫజల్ మాట్లాడుతూ 3:30 గంటలకు అగ్నిప్రమాదం జరిగిందని ఫోన్ వచ్చిందని, వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశామన్నారు. స్వల్ప అగ్ని ప్రమాదం కావడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, పొగ ఎక్కువగా పీల్చడంతో ఒకరు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ధర్నా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మండల్ ఆఫీస్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ నాయకులు నరసింహ, ఎన్ ఎల్లమ్మలు మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, అనంతర కాలంలో మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని పలు దపాలుగా విన్నవిస్తూ నిరసనలు తెలియజేస్తున్న, ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పోరాటం చేయటానికి కూడా కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఉద్యోగులకు ఫస్ట్ తేదీన వేతనాలు వస్తున్నట్లు ప్రకటిస్తున్నదని కానీ మున్సిపల్ కార్మికుల విషయంలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికులకు పారిశుద్ధ్యానికి అవసరమైన పనిముట్లు సకాలంలో అందించటం లేదని, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై మున్సిపల్ అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఎన్ని సార్లు విన్నవించిన అమలు కావటం లేదన్నారు. అధికారులు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకుంటారని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రాధాన్యతను బట్టి నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు 19500 వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి శ్రీను, లక్ష్మి, వెంకటి, కే లక్ష్మి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసిషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో .....

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు





చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృాఎతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, అధ్యాపకురాళ్లు డాక్టర్ అనురాధ, ప్రజ్వల, జ్యోతిర్మయి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వరలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృాఎషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలని అతనికి వివరించి పరిష్కరించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ – మేడ్చల్ జిల్లా వారు నూతనంగా రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సుధాకర్ రెడ్డి, టీఎస్యుపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, సెక్రటరీ ప్రేమ్ కుమార్, దుండిగల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ జయేశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్లంపట్ లోని హనుమాన్ ఆలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనంకు వెళ్తున్న శామీర్పేట్ రంగయ్య స్వాముల బృాఎందం ఆశీర్వాదం తీసుకున్నారు.

## రైతులకిచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మాడ్గుల, మేజర్న్యూస్ (జనవరి 08): 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ ఆరోపించారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా రైతులందరికి 2లక్షల రూపాయల లోపు పంట రుణాలన్ని మాఫీ చేస్తామని, రైతుభరోసా పథకం ద్వారా ఎకరాకు ప్రతియేటా 15వేల రూపాయల పంటల పెట్టుబడి సాయం అందిస్తామని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన యేడాది పాలనలో వానాకాలం, యాసంగి సీజన్లు ముగుస్తున్నా నేటికి రైతు భరోసా పథకంను అమలుచేయలేదని,2లక్షల రూపాయల లోపు పంటరుణాలను మాఫీ చేస్తామన్న హామి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లిలో బుధవారం కాసుల వెంకటేష్ మేజర్న్యూస్తో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పాటు యేడాది పాలన పూర్తిచేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఒక్క కొత్త రేషన్కార్డు జారీచేయబడలేదన్నారు. దీంతో రుణమాఫీకి అర్హత కలిగిన అనేకమంది రైతులు తమపేరిట భూమి ఉండి వారి లక్ష రూపాయల లోపు పంట రుణాలు సైతం రేషన్కార్డులు లేనికారణంగా రుణమాఫీ జరుగలేదని, అదేవిధంగా 4వ విడత ప్రకటించిన రైతురుణమాఫీ నిధులు నేటికి బ్యాంకుల్లో జమకాక రైతులు అందోళనకు గురవుతున్నట్లు కాసుల చెప్పారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లో శిశు సంరక్షణ సంస్థల పిల్లలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ పి. విజయారెడ్డి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శిశు సంరక్షణ సంస్థలలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయ రెడ్డి లు పాల్గొన్నారు. శిశువుల భవిష్యత్తు పటిష్ఠం చేయడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఈ



కార్యక్రమం నిర్వహించబడిందనీ మంత్రి తెలిపారు .పిల్లలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించడంతోపాటు, వారి శ్రేయస్సు కోసం కొనసాగిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి మాట్లాడుతూ, శిశువుల అభివృాఎద్ధి మా ప్రధాన లక్ష్యం. వారి భవిష్యత్తు మెరుగ్గా ఉండేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అన్ని వేళల మద్దతుగా ఉంటాననీ తెలిపారు .ఈ పిల్లల జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, శిశు సంరక్షణ సంస్థల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవచ్చు : అది సహజం

## భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్య : రాచురి అనిల్



ల్వాల్ మేజర్ న్యూస్.: రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు చేసుకోవడం సహజం కానీ బైతిక దాడులకు పాల్పడటం సిగ్గుపడాల్సిన విషయమని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆల్వాల్ సర్కిల్ నాయకుడు రాచూరి అనిల్ అన్నారు. సోమావారం భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అల్వాల్ సర్కిల్ నాయకుడు రాచూరి అనిల్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అల్వాల్ సర్కిల్ బిజెపి యువమోర్చా నాయకులు అనిల్ మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ ఎన్. ఎస్. యు. ఐ. యూత్ కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై, అక్కడే ఉన్నటువంటి రాష్ట్ర నాయకుల పైన, దళిత నాయకుల పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయ క్షేత్రంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమైనప్పటికీ ఇలాంటి భౌతికమైన దాడులను పిరికిపందల చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి ఇలాంటి భౌతికమైన దాడులకు పాల్పడితే తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నాం. ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్ , సంతోష్ గౌడ్ , నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ , అల్వాల్ డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్ . వెంకటాపురం డివిజన్ అధ్యక్షులు ఆంటోనీ రవి కిరణ్ , జిల్లా నాయకురాలు సుజాత , తూప్రాన్ లక్ష్మణ్, అరవింద్ రెడ్డి, సర్వేశ్వరరావు, రవి, రాకేష్, రాజు, భరత్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీ, ఎస్సి, ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ చేయాలి : భారత జాతీయ లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సి, ఎస్టీ, బీసీ. ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలనీ, లోక్ దళ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయం లో నేటి ముఖ్యమంత్రి, రేవంత్ ఇచ్చిన హామీల మేరకు సంవత్స రం గడిసినా ఎస్సి, ఎస్టీ, బి సి, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు నేటికీ అందకుండా పోయాయని, ఓసి రిజర్వేషన్ లతో కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రకుల పక్ష పాతం వహిస్తూ. కింది వర్గాల ఉద్యోగాలను వారికే కట్టబె డుతున్న రేవంత్ వైఖరిని నిరసిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ అధ్యర్యంలో నిరసన కార్యక్రమాలు చెపడతామని వుల్లూరు హెచ్చరిం చారు. విద్యార్థుల కు సరైన ఆహారాన్ని అందించలేని నిస్సహాయ స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన ఎద్దె వా చేశారు. ఇకనైనా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాదీనం చేసుకుని. రాజ్యాంగం ప్రకారం రేవంత్ రెడ్డి పాలన చేయాలనీ, పాలన ప్రజల పక్షాన ఉండాలని హితవు పలికారు.

# కొత్త సంవత్సరం అంతా మంచే జరుగుతుంది : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కోరారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన అఖిల భారత యాదవ మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులతో పాటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సవర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదవుల రాజకీయ, ఆర్థిక చైతన్యం కోసం అందరు ఐక్యమత్యంగా ఉండాలని, యాదవ జాతి శ్రేయస్సు కోసం సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ సింగిల్‌విండో చైర్మన్ బక్కన్న యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ యాదవ్, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, గడ్డం రాజ్యలక్ష్మి యాదవ్, మన్నె నారాయణ యాదవ్, ఎల్లనమోని శ్రీనివాస్ యాదవ్, చీపిరి రవి యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, దన్నాడ వెంకటేష్ యాదవ్, బాలయ్య యాదవ్, ప్రవీణ్ యాదవ్, మురళీ యాధవ్, శరత్ యాదవ్, రమేష్ యాదవ్, సాయి యాదవ్, బాలు యాదవ్, రాములు యాదవ్, శేఖర్ యాదవ్, నర్సింలు యాదవ్, భూపాల్ యాదవ్, సంతోష్ యాదవ్, కమలేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, నర్సింహ్మ యాదవ్, శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 08) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తండ్రి మల్ రెడ్డి బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి యాదిరెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి తమ కుటుంబ సమేతంగా తొర్రూరు గ్రామంలోని స్మృతి ఘాట్‌ను సందర్శించి మల్ రెడ్డి బాల్ రెడ్డికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసించారు. పారిశుద్ధ్య కార్మికుల అంకితభావంతోనే గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. కార్మికుల శ్రమ వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని తెలిపారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల కృషి కీలకమని అన్నారు. ప్రజలు మరింత ఆరోగ్యంగా జీవించేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ మీరు ఆదర్శనీయం..!

- ఐక్యంగా ఉంటే సాధించలేనిదంటూ ఉండదు
- చించోడ్ గ్రామస్థులతో పట్టణ సిఐ విజయ్‌కుమార్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : గ్రామంలో ప్రశాంత వాతావరణ కోసం మీరు తీసుకున్న నిర్ణయం అద్భుతం... ప్రతి గ్రామంలో ప్రజలంతా ఏకమై మంచి కార్యక్రమాలకు నాంది పలికితే నవ సమాజం ఆవిష్కృతమవుతుందని పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆ గ్రామస్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడ్ గ్రామంలో స్వచ్ఛందంగా గ్రామస్థులంతా ఏకమై మద్యపాన నిషేధంతో పాటు పేకాట, ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు కొన్ని కట్టుబాట్లు రూపొందించుకొని గ్రామ పంచాయతీలో తీర్మాణం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ విజయ్ కుమార్ బుధవారం ఎస్ఐ బల్‌రాం నాయక్‌తో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ మీ గ్రామం తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. యువత చెడు మార్గం పట్టకుండా మద్యానికి బానిస కాకుండా ఉండడానికి క్షేత్ర స్థాయిలో గ్రామాలలో ఇలాంటి కట్టుబాట్లు ఉండి తీరాలన్నారు. గ్రామస్థుల తీర్మాణానాలకు వ్యతిరేఖంగా ప్రవర్తించిన వారి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అప్పుడే గ్రామంలో ఎక్కడ, ఎప్పుడు ఏం జరుగుతుందో పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో వెంటనే స్పందించిన గ్రామస్థులు రూ.75 వేల విరాళాలను సమీకరించారు. గ్రామస్థులలోని చైతన్యాన్ని చూసి పట్టణ సీఐ విజయ్ కుమార్ వారిని అభినందించారు. ప్రతీది ప్రభుత్వమే చేయాలంటే కాదని, సమాజంలో మన బాధ్యతగా మనం నడుచుకున్నప్పుడు అన్నింటిలో ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పట్టణ సీఐ విజయ్ కుమార్‌తో పాటు ఎస్ఐ బలరాం నాయక్‌ను సన్మానించారు.

# బిజెపి కార్యాలయంపై దాడికి నిరసనగా మండల కేంద్రంలో ఆందోళన



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి, నిరసనగా తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ అధికార గర్వంతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై రాళ్లతో, కట్టెలతో దాడి చేసి బీజేపీ కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం శాంతి, భద్రతలను ఖూని చేయడమే అని దాడి చేసిన కాంగ్రెస్ నాయకలను చట్టపరంగా శిక్షించాలని అనిల్ డిమాండ్ చేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శానామోని పాండు, బక్కి కుమార్, నీలకంఠ పాండు, దుగ్గపురం తిరుపతయ్య, పెరుమాళ్ళ రాజు, గెల్వలయ్య, దుగ్గపురం కుమార్, బండి యాదయ్య, పుట్ట లక్ష్మయ్య, తుమ్మ శ్రీను, రమేష్, బొల్లా బాలయ్య, నూకం మహేష్, వెంకటేష్ నాయక్, సుధాకర్, గిరి, కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.